

2లో

## టీడీపీ తోనే సమర్ధవంతమైన పాలన

- కందుల వసంతమ్మ


RK అగ్నిన్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 10 శనివారం సంపుటి : 28 సంచిక : 31


# అంచనాలకు మించి పని చేశాం



- ఆదరించిన అందరికీ రుణపడి ఉంటా
- సీఎం ఆదేశాల మేరకు గిద్దలూరు నుంచి పోటీ
- మీడియా సమావేశంలో మార్కాపురం ఎమ్మెల్యే కె.పి

అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రజల అంచనాలకు మించి పని చేశామని, తన ఐదు సంవత్సరాల ప్రయాణంలో ఆదరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం లో పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ తన తండ్రి కెపి కొండారెడ్డి రాజకీయ వారసునిగా అరం గేట్రం చేసిన తనకు నియోజకవర్గ ప్రజలు 18,600 ఓట్ల మెజారిటీ కట్టబెట్టారని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటివరకు కూడా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ శక్తికి మించి పని చేశారని తెలిపారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి 2లో

## ఎపి బీజేపీ చీఫ్ పురంధేశ్వరి తో డాక్టర్ ఏలూరి భేటీ

- బీజేపీలో చేరికకు రంగం సిద్ధం



అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దార వీడు మండలంలోని గొబ్బూరు కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ ఏలూరి రామచంద్ర రెడ్డి త్వరలో బీజేపీ లో చేరనున్నారు. శుక్రవారం ఆయన బీజేపీ ఎపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురంధేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర రాజకీయ వ్యవహారాల పై ఆమెతో చర్చించారు. విద్యార్థి దశలో ఏబీవీపీ లో పనిచేసిన ఏలూరి రామచంద్ర రెడ్డి, దేశ హితం కోసం కృషి చేస్తున్న బీజేపీ లో చేరి, తెలుగు రాష్ట్రాల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, పురంధేశ్వరి కి 2లో




మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ

# డివైడర్ ను ఢీకొట్టిన లారీ

## - డ్రైవర్ కు తీవ్ర గాయాలు



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండలం లోని గొల్లపల్లి వద్ద డివైడర్ ను లారీ ఢీకొట్టిన ఘటన లో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. త్రిపురాంతకం నుండి మార్కాపురం వైపువెళ్తున్న లారీ మంచు కారణంగా రహదారి సరిగా కనిపించక గొల్లపల్లి వద్ద రోడ్డు డివైడర్ ని ఢీకొనడంతో లారీ డ్రైవర్ శశి కుమార్ కు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న త్రిపురాంతకం 108 సిబ్బంది ఈ యం టి ఆదినారాయణ, పైలట్ ధూపాటి శ్రీను ప్రమాద స్థలానికి వెళ్లి క్షతగాత్రునికి ప్రథమ చికిత్స చేసి మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకి తరలించారు.

# సిమెంట్ రోడ్డు శంకుస్థాపన



అగ్ని న్యూస్,మార్కాపురం: 10 లక్షల రూపాయలతో పట్టణంలోని 27వ బ్లాక్లో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజీ కాలువలకి శుక్రవారం 27 బ్లాక్ కౌన్సిలర్ కసెట్టి నగేష్ కుమార్ శంకుస్థాపన చేశారు.మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి సహకారంతో వార్డును అభివృద్ధి పనులు చేసినట్లు నగేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ బ్లాక్ కౌన్సిలర్ బందారు శ్రీనివాసులు, కాంట్రాక్టు డివి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# టీడీపీ తోనే సమర్ధవంతమైన పాలన

అగ్ని న్యూస్, మార్కాపురం: వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే సమర్ధవంతమైన పాలన సాధ్యం అవుతుంది అని టీడీపీ నాయకురాలు కందుల వసంతమ్మ అన్నారు. మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వారి సతీమణి కందుల వసంతమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక పట్టణంలోని 24 వ వార్డులో శుక్రవారం భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఇంటికి వెళ్ళి, యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు మహిళలు, 24 వ వార్డ్ తెలుగు మహిళలు , ఝాన్సీ ,భాను, పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంచనాలకు మించి పని చేశాం

కృషి చేసినట్లు తెలియజేశారు వదుల్లో బిసి రిజర్వేషన్ సర్టిఫికెట్లు ఇప్పించడం మార్కాపురంలో రెండవ సాగర్ పైపులైను షాది ఖానా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు ఇప్పించడము భక్తుల సహకారంతో దాని నిర్మాణం చేపట్టడం సంతోషాన్ని కలిగించే అంశాలన్నారు అలాగే 16 వేల మందికి జగనన్న గృహాలు నియోజకవర్గంలో పీహెచ్సీలు, సిహెచ్సిలు నిర్మించడం చాలా గొప్ప విషయం అన్నారు. నియోజకవర్గంలో మూడు సబ్ స్టేషన్లు ఏర్పాటుచేశామన్నారు. పశ్చిమ ప్రకాశం జిల్లా కు గర్వకారణం అయిన మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయని, జిల్లా ఆశాజ్యోతి అయిన వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిందని ఇందుకు నేను గర్వపడుతున్నా అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల విషయంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడు కలిసినా నియోజకవర్గం ఎలా ఉంది, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయా అంటూ అడిగే వారని, అలాంటి ముఖ్యమంత్రిని మరోసారి సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.సిఎం జగన్మోహన్ రెడ్డి, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తనకు గిద్దలూరు నుండి పోటీ చేసే అవకాశం ఇచ్చారని, ఇది తనకు లభించిన సువర్ణ అవకాశంగా భావిస్తున్నట్లు ప్రకటించారు. గిద్దలూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని నాయకులు, కార్యకర్తలు, అభిమానుల అండదండలతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటివరకు తనను ఆదరించిన మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మున్ముందు కూడా పార్టీ పట్ల ఇదే రీతిన అభిమానాన్ని చూపించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.విలేకరుల సమావేశం లో మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఎయంసీ చైర్మన్ మీర్జా షంషీర్ ఆలీబేగ్, మునిసిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్, జడ్పీటీసీ నారు బాపనరెడ్డి, తర్లుపాడు మండల నాయకులుసుబ్బారెడ్డి, మురారి, మార్కాపురం నాయకులు చాతరాజుపల్లి శ్రీనివాస్, మాజీ ఎయంసీ చైర్మన్ గొలమారు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎపి బీజేపీ చీఫ్ పురంధేశ్వరి తో డాక్టర్ ఏలూరి భేటీ

చెప్పినట్లు సమాచారం.పార్టీలో ఏలూరికి సముచిత స్థానం కల్పిస్తామని ఆమె చెప్పారని ఏలూరి అనుచరులు తెలిపారు ప్రధాని నరేంద్రమోదీ దార్శనికత, పురంధేశ్వరి అంకితభావం కారణంగా తాను బీజేపీలో చేరనున్నట్లు ఏలూరి తెలిపారు. వచ్చే రోజుల్లో ప్రధాని నరేంద్రమోదీ హాట్రిక్ విజయాలతో దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తారని ఏలూరి ఆకాంక్షించారు.ఇక ఏపీలో బీజేపీని పురంధేశ్వరి మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్తారన్నారు. ప్రకాశం జిల్లా రాజకీయాలు, పార్టీ ఆలోచనల మేరకు తాను నిబద్ధతగల సైనికుడిలా పనిచేస్తానని, ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి చెప్పారు.



# ఎమ్మెల్యే అన్నా ను అభినందించిన వైశ్య యూత్



అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కాపురం నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఇన్చార్జిగా నియామకమైన గిద్దలూరు ఎమ్మెల్యే అన్న రాంబాబును శుక్రవారం పలువురు వైశ్య యువకులు కలిసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే అన్నా విజయం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. అన్నా ను కలిసిన వారిలో తాళ్లపల్లి ప్రసాద్, కాకుమాను మధు, పిటి రమేష్, నటరాజ్ ప్రసాద్, భ్రమరాంబ మెడికల్ ప్రసాద్, గొంట్ల కృష్ణ ,రామడుగు వెంకటేశ్వర్లు, రామడుగు రమేష్,రామడుగు గోపి, రామడుగు ప్రసాద్ లు ఉన్నారు.

# పోలేరమ్మ అమ్మవారికి అమావాస్య పంచామృత పూజలు




అగ్ని న్యూస్,మార్కాపురం: గ్రామ దేవత అల్లూరి పోలేరమ్మ దేవస్థానంలో అమ్మవారి అభిషేక అర్చకులు దేవులపల్లి పవన్ కుమార్ శర్మ అమావాస్య సందర్భంగా శ్రీ అల్లూరి పోలేరమ్మ దేవికి పంచామృత అభిషేకం, తదుపరి దేవి ఖడ్గమాల సహిత శ్రీ సూక్తా దుర్గాసూక్త దుర్గ అష్టోత్తర కూష్మాండ దీపదేవత ఆవాహన అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# నేడు వై ఎస్ ఆర్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ



అగ్నిన్యూస్,త్రిపురాంతకం: త్రిపురాంతకం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు వై ఎస్ ఆర్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నేటి ఉదయం 10 గంటల కు నిర్వహించడం జరుగుతుందనీ త్రిపురాంతకం మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని చెక్కులు పంపిణీ చేస్తారనీ కావున ఈ సమావేశంలో త్రిపురాంతకం మండలంలోని ప్రజాప్రతినిధంలు, మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ కమిటీలు,సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, కార్యకర్తలు, వైస్సార్సీపీ అభిమానులు అందరు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నేడు సిఎం జగన్ పర్యటన పై సమీక్ష





అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: జిల్లా ప్రజల ప్రాణవాయువు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వెలుగొండ ప్రాజెక్టు టన్నెల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్న సి యం వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన వివరములకు సంబంధించి శనివారం సాయంత్రం 4 గంటలకు యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో గల డా బిఆర్ అంబేడ్కర్ భవన్ నందు సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డా ఆదిములపు సురేష్, నియోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ముఖ్య నాయకులు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, మండల సచివాలయ కన్వీనర్లు, సర్పంచులు,ఎంపీటీసీలు ఇతర అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు అందరూ పాల్గొనాలని పార్టీ నాయకులు కోరారు.

# వైకాపా ప్రభుత్వంలో బి సి లకు ప్రాధాన్యత లేదు



అగ్ని న్యూస్, పుల్లలచెరువు: వైకాపా ప్రభుత్వంలో బి సి లకు ప్రాధాన్యత లేదనీ యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. పట్టణంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీ లకు ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రతి ఒక్కరికి అన్యాయమే జరిగిందని తెలిపారు. చంద్రబాబు హయాం లోనే బీసీలకు న్యాయం చేకూరిందని తెలిపారు బీసీలందరు చంద్రబాబు వెంటే ఉన్నారని, అందరూ ఏకమై చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని ఎరిక్షన్ బాబు కోరారు. కార్యక్రమంలో బీసీ నాయకులు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి


కేవలం 499/- మాత్రమే only soft copy

# ప్రతి కుటుంబానికి 100 రోజుల పని పూర్తయ్యేలా చూడాలి




అగ్ని న్యూస్, దోర్నాల:ప్రతి కుటుంబానికి 100 రోజుల పని పూర్తయ్యేలా చూడాలనీ ప్రాజెక్టు డైరెక్టర్ శీనారెడ్డి తెలిపారు. క్లస్టర్ ఆఫీస్ నందు ఐటీడీఏ మండలాలైన దోర్నాల పుల్లలచెరువు ఎర్రగొండపాలెం ఉపాధి హామీ సిబ్బందితో డ్రామా ప్రాజెక్టు డైరెక్టర్ శీనారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సవావేశంలో మాట్లాడుతూ చెంచు గూడెంలో ఉండే ప్రతి ఒక్క కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని మిగతా ఎస్సీ ఎస్టీ కుటుంబాలని కూడా ఉపాధి హామీ ద్వారా వంద రోజులు పూర్తి అయ్యే విధంగా చూడాలి అని సూచించారు ఈ సమీక్ష సమావేశానికి జిల్లా విజిలెన్స్ అధికారి ఝాన్సీ రాణి అదనపు జిల్లా విజిలెన్స్ అధికారి వెంకటస్వామి మార్కాపురం క్లస్టర్ ఏపీడి నిర్మలా దేవి మూడు మండలాల ఎంపీడీవోలు ఏపీవోలు పీఏ లు జూనియర్ టి ఏ లు పాల్గొన్నారు.

## పెద్దారవీడులో పల్లెకు పోదాం కార్యక్రమం



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని గ్రామాలలో పల్లెకు పోదాం గావ్ ఛలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దారవీడు మండలం లోని గ్రామాలలో గడప గడపలో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని కేంద్రంలో బిజెపి పార్టీ మన రాష్ట్ర ప్రజలకు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా తెలుసుకొని కేంద్రం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ తోకపల్లి, గోబ్బురు, కొత్తపల్లి, పెద్దారవీడు, బిచెర్లోపల్లి, రామాయపాలెం గ్రామాలను పర్యటిస్తూ రాత్రికి రామాయపాలెం లో పల్లె నిద్ర చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ బొచ్చు మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు పి వెంకిరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బి సుబ్బారెడ్డి, బి జె వై ఎం జిల్లా ఉపాధ్యక్షుడు జి వి రెడ్డి లు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్ అందచేసిన జంకె



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: కొనకనమిట్ల మండలం నాగంపల్లి గ్రామానికి చెందిన ఇజ్రా కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 40 వేల మంజూరైన చెక్కును జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి అందచేశారు. శుక్రవారం మార్కాపురంలో తన స్వగృహంలో ఆయన చెక్ అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి బోయ కార్పోరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రం సిబ్బంది కి అవగాహన సదస్సు





అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు సబ్ డివిజన్ లోని గిద్దలూరు, కొమరోలు, రాచర్ల ,బేస్తవారిపేట మండలాల్లోని ఆర్ బి కే సిబ్బందికి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గోపీచంద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గిద్దలూరు ఎంపీడీవో కార్యాలయంలో ఈ మిర్చా 2.0 ప్రాజెక్ట్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి విష్ణు ప్రియ ,గిద్దలూరు, రాచర్ల వ్యవసాయ శాఖ అధికారులు భాస్కర్ రెడ్డి, రఫీ,సాంకేతిక వ్యవసాయ శాఖ అధికారి బాషా, ఎపియంఐపి ఎంఐడిసి ఒబయ్య, మోహన కృష్ణ,కొమరోలు,రాచర్ల, గిద్దలూరు, బేస్తవారిపేట రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు

RIMS
IIT - JEE & NEET ACADEMY
ROOTS INSTITUTE OF MATHEMATICS & SCIENCES
Regd : 998/2022
Gate Way to Success .....
Vasantha Nagar, Beside Current Office, Tarlupadu Road, MARKAPUR
Offers Coaching For...
I to V Primary Tuition
VI to IX IIT Foundation
VI to IX NEET Foundation
VI to X Foundation
APRJC & CEEP Enterence Exams Coaching Classes
Spoken English Long term Classes
Advance Inter Classes (Maths, Physics,Chemistry)
Engineering Mathematics -M1,M2,M3,P&S and CVSM
Director : D.Srinivasa Reddy
MSc.,M.Phil.,M.Ed
Associate Professor Of Mathematics
9912854085 - 99662 27409

పంతులు మెస్
యస్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

## గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి - డిప్యూటీ డిఎంహెచ్ఓ




అగ్ని న్యూస్, పెద్దారవీడు: ప్రతి గర్భవతి పౌష్టికాహారం తీసుకోవాలని,డిప్యూటీ డిఎంహెచ్ఓ పద్మావతి తెలిపారు.మండలంలోని పెద్దారవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పద్మావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం జరుగుతున్న ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించారు.వైద్యశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె గర్భవతులతో వాట్లాడుతూ ఎక్కువగా ఆకుకూరలు, పాలు ,పండ్లు తీసుకోవాలని వారికి తెలియజేశారు. ప్రతి గర్భవతిని సకాలంలో గుర్తించి ఆర్ సి హెచ్ రికార్డ్లో నమోదు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పు అయ్యే విధంగా గర్భవతులకు సూచనలు ఇవ్వాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి ,సిహెచ్ హరినాథ్ , హెల్త్ సూపర్వైజర్ సుభాని హెచ్. వి కనకదుర్గాంబ పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల పై ప్రభుత్వ నిర్బంధం పట్ల నిరసన



అగ్ని న్యూస్, గిద్దలూరు: రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 8వ తేదీన చలో విజయవాడకు ధర్నాకు పిలుపునివ్వగా రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లను ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించడంతో ఆ నిర్బంధానికి వ్యతిరేకంగా గిద్దలూరు తాసిల్దార్ కార్యాలయం నుండి వైయస్సార్ సర్కిల్ వరకు నిరసన ర్యాలీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ధర్నాకు అనుమతి ఇచ్చి ధర్నాకు పోనివ్వకుండా ఆశా వర్కర్లను ఎక్కడికక్కడే పోలీస్ స్టేషన్లో నిర్భందించి భయభ్రాంతులకు గురి చేసిందని అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశ వర్కర్ల వేతనాలు పెంచాలని ప్రభుత్వమే రికార్డులు ఇవ్వాలని ఆశా వర్కర్ యొక్క పనిభారం తగ్గించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని చనిపోయిన ఆశ వర్కర్ల కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రిటైర్డ్ అయిన ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమస్యలు పరిష్కరించకుండా ఆశ వర్కర్లపై నిర్బంధం ప్రయోగించి ఉద్యమాలను అనచడం దుర్మార్గమైన చర్య అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలోఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జి ఇశ్రాంతమ్మ, ఎల్ రాజమణి, ఎం సరోజ,చెన్నమ్మ, డి సుశీల, తదితరులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వైవీకి అభినందనలు తెలిపిన వైకాపా రాష్ట్ర ఓసీ యూత్ ప్రెసిడెంట్ గోవింద రెడ్డి



అగ్ని న్యూస్, అమరావతి: సి యం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, టీటీడీ మాజీ చైర్మన్ వై.వీ. సుబ్బారెడ్డి ని రాజ్యసభ కు ఎంపిక చేయటం సంతోషకరమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓసీ యూత్ ప్రెసిడెంట్ గోగిరెడ్డి గోవిందరెడ్డి అన్నారు. వైవీ సుబ్బారెడ్డిని రాజ్యసభకు ఎంపిక చేసిన సందర్భంగా గోవింద రెడ్డి, వైవీ సుబ్బారెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసంలో కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## విద్యార్థులు ఉన్నత ఆశయాల తో

# చదువులు చదవాలి

**- సబ్ కలెక్టర్ రాహుల్ మీనా**





అగ్ని న్యూస్, దోర్నాల: విద్యార్థులు ఉన్నత ఆశయాల కోసం చదువులు చదవాలని, అందుకు సహకరించే స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయని, తల్లిదండ్రులు గమనించి విద్యార్థులను బడికి పంపించాలని సబ్ కలెక్టర్ రాహుల్ మీనా తల్లిదండ్రులకు సూచించారు. శుక్రవారం దోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ కే ఏ ఏం, పి జి ఎన్ ఎఫ్ ఆర్థిక సహకారం ఎఫర్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 150 సైకిళ్ళలను సబ్ కలెక్టర్ రాహుల్ మీనా పిజిఎన్ఎఫ్ ఇంటర్నేషనల్ కన్వీనర్ గుల్లా పల్లి శ్రీనివాసరావు లు ఎఫర్ట్ సంస్థ జే వి. మోహన్ రావు లు అందించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, అధికారులు పాల్గొన్నారు.



## పోలింగ్ బూత్ ల పరిశీలించిన

# పోలీసు అధికారులు



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని పోలింగ్ బూత్ లను శుక్రవారం సాయంత్రం పోలీసు అధికారులు పరిశీలించారు. స్థానిక సి ఐ ఆవుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై అబ్దుల్ రెహమాన్ పట్టణంలోని పోలింగ్ బూత్లను పరిశీలించారు. సమస్యాత్మక బూత్ లలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయాలపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు.

# తూర్పు పల్లిలో బాబు ష్యూరిటీ కార్యక్రమం



అగ్ని న్యూస్,మార్కాపురం:మండలం లో తూర్పుపల్లి గ్రామం లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం శుక్రవారం కందుల విఘ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామస్తులు హరతులు, పూలదండలు, శాలువాలతో స్వాగతం పలికారు.ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. నలభై సంవత్సరాలు విలువలతో కూడిన రాజకీయాలకు పెట్టింది పేరు చంద్రబాబు నాయుడు అని, ఇంటింటికి తిరిగి తెలుగుదేశం నాయకులు కార్యక్రమం చేపట్టారు.అక్రమంగా కేసులో ఇరికించి చంద్రబాబును ఇబ్బంది పెట్టిన ఈ ప్రభుత్వం త్వరలో పతనం అవుతుందని అన్నారు. భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామానుజుల రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, దూదేకుల మస్తానయ్య, జంకె రమణారెడ్డి,తిరుమల రెడ్డి వెంకట్ రెడ్డి,కోటి ,కాశి,సెనగ నాసర్ రెడ్డి,అశోక్ రెడ్డి లు పాల్గొన్నారు.



## వైభవంగా అభయ ఆంజనేయ స్వామి



### దశమ వార్షికోత్సవ వేడుకలు

అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కెట్ యార్డ్ వద్ద గల గుండ్లకమ్మ పక్కనగల శ్రీశ్రీశ్రీ జై అభయ ఆంజనేయ స్వామి దివ్య క్షేత్రం దశమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామి వారికి తమలపాకుల అర్చన,రుద్ర హోమం, హనుమంత హోమం, చండీ హోమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు కోలాటాలతో భక్తులను ఆకట్టుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పట్టణ సమస్యల మీద కమిషనర్ కి బీజేపీ వినతి



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణ సమస్యలపై పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో మున్సిపల్ కమిషర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా పట్టణం లో ట్రాఫిక్ సమస్యపై పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్ మార్కింగ్ ఏర్పాటు చేయాలని,పట్టణం లో కొన్ని ప్రాంతాలలో వీది దీపాలు కూడా పని చేయడం లేదనీ,డ్రైనేజ్ కాలువలు పూడిక సరి అయిన సమయం లో తీయడం లేదనీ వారు తెలిపారు. అంతే కాక పట్టణం లో తాగు, వాడుక నీరు రావడం లేదనీ కావున తక్షణమే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,పట్టణ జనరల్ సెక్రెటరీ మునగనూరి రామకృష్ణ,పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ,పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు యం రమణ,నియోజక వర్గ ఎస్సీ మోర్చ ఇంఛార్జి బండారు జయ ప్రసాద్,బాజి,కిసాన్ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఏడావల్లి గురుస్వామి పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)